ఎన్నో ఉత్పత్తులు ఖండాలు, దేశాలు దాటి ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్నాయి. ఇందులో కీలకం రవాణా. తక్కువ ఖర్చుతో, అధిక పరిమాణంలో వస్తువులను చేరవేయడానికి జల రవాణాను మించిన మార్గం లేదు. ఇందులో కీలకం సముద్రమే. పెద్ద తీరరేఖ ఉండటం మనదేశ ప్రత్యేకత. దీంతో పోర్టులు విస్తరిస్తున్నాయి. కొత్తవీ ఏర్పాటవుతున్నాయి. ఈ పరిణామాలన్నీ షిప్పింగ్ కోర్సులు పూర్తిచేసుకున్నవారికి మేటి అవకాశాలు అందిస్తున్నాయి. ఈ రంగంలో ఆసక్తి ఉన్నవారికోసం ప్రత్యేక సంస్థలు వెలిశాయి. వాటిలో పలు కోర్సులు పూర్తిచేసుకోవచ్చు. మన దేశంలో ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ ఈ విభాగంలో ముఖ్యమైన సంస్థ. ఇందులో డిప్లొమా, యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. ఆ వివరాలు..



# మేటి అవకాశాలకు.. మారిటైమ్ కోర్సులు

మన దేశంలో 12 మేజర్, 200కు పైగా నాన్ మేజర్ పోర్టులు ఉన్నాయి. దేశం వెంబడి సుమారు 7500 కి.మీ. తీర రేఖ ఉంది. దేశ ఆర్థిక వృద్ధిలో సముద్ర రవాణా కీలక పాత్ర వహిస్తోంది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా నౌకాయానానికి ప్రాధాన్యమూ పెరుగుతోంది. తక్కువ ఖర్చుతో భారీస్థాయిలో సామగ్రిని జల మార్గం గుండా దేశాలు, ఖండాలు దాటి లక్ష్య ప్రాంతాలకు చేర్చడంలో.. నౌకలు, నిపుణుల పాత్రే కీలకం. ఈ విభాగంలో సేవలు అందిస్తున్నవారు ఆకర్షణీయ వేతనాలు పొందుతున్నారు. కష్టపడాలనే స్వభావం, సముద్రయానంపై ఆసక్తి ఉన్నవారు ఇండియన్ మారిటైమ్ విశ్వ విద్యాలయం, అనుబంధ సంస్థలు అందించే కోర్సుల్లో చేరేందుకు ప్రయత్నించవచ్చు.

షిప్పింగ్‌లో సుశిక్షితులను అందించడానికి కేంద్ర ప్రభుత్వం 2008లో చెన్నైలో ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీని నెలకొల్పింది. దీనికి నవీ ముంబై, ముంబై పోర్టు, కోల్‌కతా, విశాఖ పట్నం, కొచిల్లో క్యాంపస్‌లు ఏర్పాటుచేశారు. వీటికి దేశవ్యాప్తంగా 18 అనుబంధ కళాశాలలూ నెలకొల్పారు. వీటిలో 15కు పైగా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ పరీక్ష ప్రతిభతో అవకాశం లభిస్తుంది. వీటిని పూర్తిచేసుకున్నవారు కెప్టెన్, షిప్ బిల్డర్, డిజైనర్, పోర్ట్ మేనేజర్, లాజిస్టిక్స్ ఎక్స్‌పర్ట్, మెరైన్ ఆపరేషన్స్ మేనేజర్, మెరైన్ ఇన్సూరెన్స్ స్పెషలిస్ట్, మెరైన్ టెర్మినల్ మేనేజర్, షిప్పింగ్ ఏజెంట్, డెక్ ఆఫీసర్, మెరైన్ పైలట్, మెరైన్ టెక్నీషియన్, మెరైన్ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, మెరైన్ సర్వేయర్, కన్సల్టెంట్, నావల్ ఆర్కిటెక్ట్, రిసెర్చ్ సైంటిస్ట్.. తదితర హోదాలతో సేవలు అందించవచ్చు. ఇక్కడి విద్యార్థులను పలు షిప్పింగ్ సంస్థలు ప్రాంగణ నియామకాల్లో అవకాశం కల్పిస్తున్నాయి. వీరు ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ విధులు నిర్వర్తించవచ్చు.

## ఇవీ కోర్సులు...

**అండర్ గ్రాడ్యుయేట్..**

**బీటెక్:** మెరైన్ ఇంజినీరింగ్, నావల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజినీరింగ్

**బీబీఏ:** లాజిస్టిక్స్, రిటైలింగ్ అండ్ ఇ-కామర్స్; మెరైన్ లాజిస్టిక్స్

**బీఎస్సీ:** నాటికల్ సైన్స్, షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్

**డిప్లొమా:** నాటికల్ సైన్స్ (కోర్సు వ్యవధి ఏడాది) **అర్హత:** బీఎస్సీ, బీటెక్, డిప్లొమా కోర్సులకు ఇంటర్‌లో 60 శాతం మార్కులతో ఎంపీసీ గ్రూపు ఉత్తీర్ణులు అర్హులు. అలాగే పదోతరగతి లేదా ఇంటర్ ఇంగ్లిష్ సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు సాధించాలి. బీబీఏ కోర్సులకు 60 శాతం మార్కులతో ఇంటర్ అన్ని గ్రూపుల విద్యార్థులూ అర్హులే.

## పీజీలో..

**ఎంటెక్:** నావల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజినీరింగ్, డ్రెడ్జింగ్ అండ్ హార్బర్ ఇంజినీరింగ్, మెరైన్ టెక్నాలజీ

**ఎంబీఏ:** ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్, పోర్ట్ అండ్ షిప్పింగ్ మేనేజ్‌మెంట్

**అర్హత:** ఎంటెక్ కోర్సులకు సంబంధిత లేదా అనుబంధ బ్రాంచ్‌లో 60 శాతం మార్కులతో బీటెక్ ఉత్తీర్ణత. ఎంబీఏ కోర్సులకు 50 శాతం మార్కులతో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత.

**పీజీ డిప్లొమా:** మెరైన్ ఇంజినీరింగ్ (కోర్సు వ్యవధి ఏడాది)

**అర్హత:** బీఈ/బీటెక్ 50 శాతం మార్కులతో మెకానికల్ ఇంజినీరింగ్/ నావల్ ఆర్కిటెక్చర్ ఉత్తీర్ణత.

## ప్రవేశం:

ఈ సంస్థల్లోని సీట్లకు వివిధ మార్గాల్లో ప్రవేశం పొందవచ్చు. బీబీఏ కోర్సులకు సీయూఈటీ యూజీ/ఇంటర్ మార్కులతో అవకాశం కల్పిస్తారు. పీజీలో కొన్ని కోర్సులకు సీయూఈటీ పీజీ/ గేట్ స్కోరుతో అవకాశం ఉంటుంది. క్యాట్/ సీమ్యాట్/ మ్యాట్ స్కోరుతో ఎంబీఏ సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సంస్థ నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష(ఐఎంయూ సెట్)తోనూ అవకాశం కల్పిస్తారు. కొన్ని కోర్సులకు అకడమిక్ మార్కుల మెరిట్‌తోనూ చేర్చుకుంటారు.

## ఐఎంయూ సెట్

యూజీ కోర్సుల ప్రశ్నపత్రం 200 మార్కులకు ఉంటుంది. ఇంగ్లిష్, జనరల్ ఆప్టిట్యూడ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో 10+2 స్థాయి ప్రశ్నలు వస్తాయి. ఎంబీఏ కోర్సులకు 120 ప్రశ్నలు ఉంటాయి. క్వాంటిటేటివ్ ఎబిలిటీ, డేటా ఇంటర్ ప్రిటేషన్, వెర్బల్ ఎబిలిటీ, రీజనింగ్ అంశాల్లో ప్రశ్నలు అడుగుతారు. ఎంటెక్ కోర్సుల ప్రశ్నపత్రం 120 మార్కులకు ఉంటుంది. ఇంగ్లిష్, మ్యాథ్స్‌తోపాటు మెకానికల్ / నావల్ ఆర్కిటెక్చర్ / మెరైన్ / సివిల్ వీటిలో ఏదో ఒక విభాగం నుంచి అభ్యర్థి జవాబులు రాయాలి. అన్ని పరీక్షలూ ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. తప్పు సమాధానాలకు పావు మార్కు చొప్పున తగ్గిస్తారు.

ఐఎంయూ.. పీహెచ్‌డీ, ఎంఎస్ రిసెర్చ్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ కోర్సులనూ అందిస్తోంది. వీటిలో ప్రవేశానికి ప్రత్యేకంగా ప్రకటన వెలువడుతుంది. పరీక్ష, ఇంటర్వ్యూలతో అవకాశం కల్పిస్తారు.

**దరఖాస్తులకు చివరి తేదీ:** మే 5

**పరీక్ష తేదీ:** జూన్ 8 **పరీక్ష కేంద్రాలు:** అనంతపురం, హైదరాబాద్, కరీంనగర్, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్.

**వెబ్‌సైట్:** www.imu.edu.in

# నోటీస్ బోర్డు

## అప్రెంటిస్

### సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో 733 అప్రెంటిస్‌లు

బిలాస్‌పుర్ డివిజన్‌లోని సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే ఒప్పంద ప్రాతిపదికన 733 అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**ట్రేడులు:** కార్పెంటర్, సీఓపీఏ, డ్రాఫ్ట్స్‌మెన్ (సివిల్), ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రికల్ (మెకానికల్), ఫిట్టర్, మెషినిస్ట్, పెయింటర్, ప్లంబర్, మెకానికల్ (ఆర్ఏసీ), ఎస్ఎండబ్ల్యూ, స్టెనో (ఇంగ్లిష్), స్టెనో (హిందీ), డీజిల్ మెకానిక్, టర్నర్, వెల్డర్, వైర్‌మెన్, కెమికల్ ల్యాబొరేటరీ అసిస్టెంట్, డిజిటల్ ఫొటోగ్రాఫర్.

**అర్హత:** పదో తరగతి, ఇంటర్మీడియట్, సంబంధిత విభాగాల్లో ఐటీఐ ఉత్తీర్ణత.

**వయసు:** 24 ఏళ్లకు మించరాదు. **ఎంపిక:** పది, ఇంటర్ మార్కుల మెరిట్‌తో.

**ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 12-04-2024.

**వెబ్‌సైట్:** https://secr.indianrailways.gov.in/

### గ్యాస్ టర్బైన్ రిసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో..

బెంగళూరు, డీఆర్‌డీవో, గ్యాస్ టర్బైన్ రిసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ 150 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీ (ఇంజినీరింగ్): 75
2. గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీ (నాన్ ఇంజినీరింగ్): 30
3. డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీ: 20
4. ఐటీఐ అప్రెంటిస్ ట్రైనీ: 25

**విభాగాలు:** మెకానికల్/ ప్రొడక్షన్/ ఇండస్ట్రియల్/ ఏరోనాటికల్/ ఏరోస్పేస్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికాం ఇంజినీరింగ్. **అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, బీఈ, బీటెక్, బీకాం, బీఎస్సీ, బీఏ, బీసీఏ, బీబీఏ. **వయసు:** 18-37 ఏళ్లకు మించకూడదు.

**స్టైపెండ్:** నెలకు రూ.9000 **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 09-04-2024

**వెబ్‌సైట్:** https://www.drdo.gov.in/drdo/

### కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో రిగ్గర్ ట్రైనీ

కేంద్ర ప్రభుత్వ సంస్థకు చెందిన కేరళలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్.. ఒప్పంద ప్రాతిపదికన అప్రెంటీస్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అప్రెంటీస్ (రిగ్గర్ ట్రైనీ): 20 ఖాళీలు

**అర్హత:** ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత.

**వయసు:** 18 నుంచి 20 ఏళ్ల మధ్య ఉండాలి.

**జీతం:** మొదటి ఏడాది రూ. 6000. రెండో సంవత్సరం రూ. 7000.

**ఎంపిక:** ఫిజికల్ టెస్టు, షార్ట్‌లిస్ట్ తదితరాల ఆధారంగా.

**ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 30-03-2024.

**వెబ్‌సైట్:** https://cochinshipyard.in/

# ఏ పుస్తకాలు చదవాలి?

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) పరీక్షలకు సన్నద్ధమవుతున్నాను. వీటికి ఉపయోగపడే పుస్తకాలు తెలపండి.**

**- జి.వెంకట దుర్గ**

■ సాధారణంగా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ఉద్యోగ పరీక్షలకు పోటీ ఎక్కువగానే ఉంటుంది. కనీసం ఒక సంవత్సరంపాటు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధమైతే ఉద్యోగం పొందడం కష్టం కాదు. ఏదైనా పోటీ పరీక్ష రాయాలనుకున్నప్పుడు ముందుగా ఆ పరీక్షకు సంబంధించిన సిలబస్ వివరాలు సేకరించి అందులో ఉన్న వివిధ విభాగాలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలి. పరీక్షకు సంబంధించిన పూర్వ ప్రశ్న పత్రాలను కూడా పరిశీలించి, మీ ప్రస్తుత సామర్థ్యంతో ఎన్ని మార్కులు తెచ్చుకోగలరు? ఉద్యోగం పొందాలంటే ఎన్ని మార్కులు అవసరం? అన్న విషయాలను ఆధారం చేసుకొని, సన్నద్ధత ఏ స్థాయిలో ఉండాలో అవగాహన ఏర్పర్చుకోండి. గతంలో ఈ పరీక్షలో విజయం సాధించిన వారితో మాట్లాడి పరీక్షకు ఎలా సన్నద్ధం కావాలో తెలుసుకోండి. వీలుంటే, ఈ పోటీ పరీక్షకు శిక్షణ ఇచ్చే వారితో కూడా మాట్లాడే ప్రయత్నం చేయండి. ఈ పరీక్షకు అవసరమైన పుస్తకాల విషయానికొస్తే.. ఆర్ ఎస్ అగర్వాల్ చాంద్ పబ్లికేషన్స్.. ఏ మోడ్రన్ అప్రోచ్ టు వెర్బల్ అండ్ నాన్ వెర్బర్ రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లతో పాటు మలయాళ మనోరమ- మనోరమ ఇయర్ బుక్, మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ పబ్లికేషన్ డివిజన్- ఇండియా ఇయర్ బుక్, ఎస్‌కే భక్షి- ఆబ్జెక్టివ్ జనరల్ ఇంగ్లిష్, లూసెంట్ పబ్లికేషన్స్- జనరల్ నాలెడ్జ్, అరుణ్ శర్మ- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ ఫర్ క్యాట్, ఎంకే పాండే- అనలిటికల్ రీజనింగ్ పుస్తకాలు ఉపయుక్తంగా ఉంటాయి. వీటితో పాటు దిశ పబ్లిషర్స్ లేదా కిరణ్ ప్రకాశన్ పబ్లికేషన్స్ ఎస్ఎస్‌సీ పూర్వ ప్రశ్నాపత్రాల పుస్తకాలను కూడా చదవండి. ఎస్ఎస్‌సీ లాంటి పోటీ పరీక్షలకు సరైన సమాధానాన్ని తక్కువ సమయంలో గుర్తించే నైపుణ్యం అవసరం. పుస్తకాలతో పాటు వార్తా పత్రికలను కూడా చదువుతూ సొంతంగా నోట్స్ తయారు చేసుకొని, వీలున్నన్ని నమూనా పరీక్షలు రాస్తూ, మీ ఉద్యోగ ప్రయత్నంలో విజయం సాధించండి.

**- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,** కెరియర్ కౌన్సెలర్

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీ సందేహాలను మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

**మా చిరునామా:**

చదువు, ఈనాడు కార్యాలయం,
అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,
రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

# తాజా ఇంటర్న్‌షిప్‌లు

## వర్క్ ఫ్రమ్ హోమ్

### మార్కెటింగ్

సంస్థ: డిజిప్లస్ స్టైపెండ్: నెలకు రూ.10,000

నైపుణ్యాలు: ఇంగ్లిష్, హిందీల్లో మాట్లాడటం

దరఖాస్తు గడువు: ఏప్రిల్ 25

☛ internshala.com/i/ee0b54

### ట్రాన్‌స్క్రిప్షన్ (మరాఠీ)

సంస్థ: సాల్విట్యూడ్

స్టైపెండ్: నెలకు రూ.10,000-25,000

నైపుణ్యాలు: బ్రిటిష్ ఇంగ్లిష్, ఇంగ్లిష్‌లో మాట్లాడటం, రాయడం, మరాఠీలో మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్, ట్రాన్‌స్క్రిప్షన్

దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5

☛ internshala.com/i/20dc55

### కలెక్షన్స్ ఎగ్జిక్యూషన్

సంస్థ: మీడియస్ టెక్నాలజీస్

స్టైపెండ్: నెలకు రూ.6,000

నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్

దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5

☛ internshala.com/i/962dfc

### యాంకరింగ్

సంస్థ: గేమ్‌స్టాక్

స్టైపెండ్: నెలకు రూ.10,000-12,000

నైపుణ్యాలు: యాంకరింగ్, ఆడియో ఎడిటింగ్, ఇంగ్లిష్‌లో మాట్లాడటం, రాయటం, హిందీలో మాట్లాడటం, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్

దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5

☛ internshala.com/i/93b7d6

### బాలీగ్రాడ్ స్టూడియోజ్

#### 1. షార్ట్ వీడియో ఎడిటింగ్

స్టైపెండ్: నెలకు రూ.5,000

నైపుణ్యాలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, ఫైనల్ కట్ ప్రో, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, వీడియో మేకింగ్, యూట్యూబ్ యాడ్స్

నైపుణ్యాలు దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5

☛ internshala.com/i/34a9cc

#### 2. మ్యూజిక్ డెవలప్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.15,000-17,000

నైపుణ్యాలు: ఏబుల్‌టన్ లివ్, అడోబ్ ఆడిషన్, అడాసిటీ, ఆడియో ఎడిటింగ్, ఆడియో మేకింగ్, ఎఫ్ఎల్ స్టూడియో (గతంలో ఫ్రూటీలూప్స్), మ్యూజిక్, వీడియో ఎడిటింగ్

దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5

☛ internshala.com/i/feb401

### పాడ్‌కాస్ట్ ప్రొడక్షన్ అండ్ ఎడిటింగ్

సంస్థ: గేమ్‌స్టాక్.ఇన్

స్టైపెండ్: నెలకు రూ.7,000-12,000

నైపుణ్యాలు: అడోబ్ ఫొటోషాప్, యాంకరింగ్, ఆడిట్ ఎడిటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్

దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5

☛ internshala.com/i/6c83da

# బీఎస్ఎఫ్‌లో గ్రూప్-బి, గ్రూప్-సి ఉద్యోగాలు

**బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్) గ్రూప్-బి, ఇంజినీరింగ్ సెటప్ గ్రూప్-సి, గ్రూప్-సి - ఎయిర్ వింగ్ (నాన్ గెజిటెడ్ నాన్ మినిస్టీరియల్) పోస్టుల భర్తీకి ప్రకటనలు విడుదల చేసింది. రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ట్రేడ్ టెస్ట్, వైద్య పరీక్షలతో నియామకాలుంటాయి.**

ఇంజినీరింగ్ సెటప్ గ్రూప్-సి కొలువులు

మొత్తం 38 ఉద్యోగాలను భర్తీచేయనున్నారు. వీటిల్లో 2 హెడ్ కానిస్టేబుల్, 36 కానిస్టేబుల్ ఖాళీలు ఉన్నాయి.

1. హెడ్ కానిస్టేబుల్ (ప్లంబర్)-1: మెట్రిక్యులేషన్, ఐటీఐ (ప్లంబర్) పాసవ్వాలి. లేదా గుర్తింపు పొందిన సంస్థలో మూడేళ్ల పని అనుభవం ఉండాలి.
2. హెడ్ కానిస్టేబుల్ (కార్పెంటర్)-1: మెట్రిక్యులేషన్, ఐటీఐ (కార్పెంటర్) ఉత్తీర్ణులవ్వాలి. లేదా గుర్తింపు పొందిన సంస్థలో మూడేళ్ల పని అనుభవం ఉండాలి.
3. కానిస్టేబుల్ (జనరేటర్ ఆపరేటర్)-13: మెట్రిక్యులేషన్, ఐటీఐ (ఎలక్ట్రీషియన్/ వైర్‌మేన్/ డీజిల్/ మోటర్ మెకానిక్) పాసవ్వాలి. లేదా కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలో మూడేళ్ల పని అనుభవం.
4. కానిస్టేబుల్ (జనరేటర్ మెకానిక్)-14: మెట్రిక్యులేషన్, ఐటీఐ (డీజిల్/ మోటర్ మెకానిక్) ఉత్తీర్ణులవ్వాలి. లేదా కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలో మూడేళ్ల పని అనుభవం.
5. కానిస్టేబుల్ (లైన్‌మ్యాన్)-9: మెట్రిక్యులేషన్, ఐటీఐ (ఎలక్ట్రికల్ వైర్‌మేన్/ లైన్‌మేన్) పాసవ్వాలి. లేదా కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలో మూడేళ్ల పని అనుభవం ఉండాలి.

అన్ని పోస్టులకు వయసు 18-25 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు సడలింపు ఉంటుంది.

**పరీక్ష ఇలా:** దీన్ని పేపర్ బేస్డ్ విధానంలో నిర్వహిస్తారు. సమాధానాలు ఓఎంఆర్ పత్రంపై గుర్తించాలి.. ప్రశ్నపత్రంలో మూడు భాగాలు ఉంటాయి. వీటికి 100 మార్కులు. వ్యవధి రెండు గంటలు.

- పార్ట్-ఎలో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ 20 ప్రశ్నలు - 20 మార్కులు
- పార్ట్-బిలో జనరల్ అవేర్‌నెస్ 20 ప్రశ్నలు - 20 మార్కులు
- పార్ట్-సిలో టెక్నికల్ సబ్జెక్టులు - 60 ప్రశ్నలు - 60 మార్కులు
- రాత పరీక్షలో జనరల్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ అభ్యర్థులు 45 శాతం, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 40 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి. అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించి ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్ (పీఎస్‌టీ) నిర్వహిస్తారు.

ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్: పురుష అభ్యర్థుల ఎత్తు 165 సెం.మీ. ఛాతీ 76 సెం.మీ. ఉండి, గాలి పీల్చినప్పుడు 81 సెం.మీ.వరకూ పెరగాలి. (20 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్నవారికి 2 సెం.మీ. సడలిస్తారు). ఎత్తు, వయసుకు తగ్గ బరువు ఉండాలి. మహిళా అభ్యర్థులు 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. బరువు 46 కిలోల కంటే తక్కువ కాకూడదు.

పీఎస్‌టీలో అర్హత సాధించినవారికి ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా.. పురుషులు 1.6 కి.మీ. దూరాన్ని 6.5 నిమిషాల్లో పరుగెత్తాలి. 11 అడుగుల లాంగ్ జంప్‌కు మూడు అవకాశాలు ఇస్తారు. అలాగే మూడు ప్రయత్నాల్లో మూడున్నర అడుగుల హైజంప్ చేయగలగాలి.

- మహిళలు 800 మీటర్ల పరుగును 4 నిమిషాల్లో పూర్తిచేయాలి. 9 అడుగుల లాంగ్‌జంప్‌ను, 3 అడుగుల హైజంప్‌ను మూడు ప్రయత్నాల్లో సాధించాలి.



## ఇంజినీరింగ్ సెటప్ గ్రూప్-బి...

1. సబ్ ఇన్‌స్పెక్టర్ (వర్క్స్) -13: సివిల్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేయాలి.
2. జూనియర్ ఇంజినీర్/ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎలక్ట్రికల్) - 9: ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా ఉండాలి.

**వయసు:** 15.04.2024 నాటికి 30 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు సడలింపు ఉంటుంది.

**పరీక్ష :** మల్టిపుల్ ఛాయిస్ విధానంలో హిందీ, ఇంగ్లిష్‌లో ఉంటుంది. రెండు పేపర్ల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

**పేపర్–1లో..** 100 ప్రశ్నలకు 100 మార్కులు. వ్యవధి గంటన్నర. మూడు సెక్షన్లు. సెక్షన్-ఎలో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ 25, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ 25, సెక్షన్-సిలో జనరల్ ఇంజినీరింగ్ (సివిల్/ఎలక్ట్రికల్) 50 ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

**పేపర్–2:** ఎస్.ఐ.(వర్క్స్): జనరల్ ఇంజినీరింగ్ (సివిల్) - 10 ప్రశ్నలు - 100 మార్కులు (12 ప్రశ్నల్లో 10 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి). వ్యవధి రెండు గంటలు. జేఈ/ఎస్ఐ (ఎలక్ట్రికల్): జనరల్ ఇంజినీరింగ్ (ఎలక్ట్రికల్) - 10 ప్రశ్నలు - 100 మార్కులు (12 ప్రశ్నల్లో 10 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి)

- ప్రతి పేపర్‌లోనూ జనరల్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 45 శాతం మార్కులు సాధించాలి.

రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించి, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ నిర్వహిస్తారు. ఆ వివరాలు ఈమెయిల్/ ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు.

**ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ):** పురుష అభ్యర్థులు 165 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఛాతీ 76 సెం.మీ. ఉండి గాలి పీల్చినప్పుడు 81 సెం.మీ. వరకూ పెరగాలి. మహిళా అభ్యర్థులు 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. బరువు 46 కేజీల కంటే తక్కువ ఉండకూడదు.

**ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ):** పురుష అభ్యర్థులు ఏడు నిమిషాల్లో 1.6 కి.మీ. దూరం పరుగెత్తాలి. మూడు ప్రయత్నాల్లో పదకొండు అడుగుల లాంగ్‌జంప్, మూడున్నర అడుగుల హైజంప్ చేయాలి. మహిళా అభ్యర్థులు ఐదు నిమిషాల్లో 800 మీటర్ల దూరం పరుగెత్తాలి. ఎనిమిది అడుగుల లాంగ్‌జంప్, రెండున్నర అడుగుల హైజంప్ మూడు ప్రయత్నాల్లో చేయాలి. మూడో దశలో ప్రాక్టికల్/ ట్రేడ్ టెస్ట్ ఉంటుంది.

## గ్రూప్-సి, ఎయిర్ వింగ్...

1. అసిస్టెంట్ ఎయిర్ క్రాఫ్ట్ మెకానిక్ (ఏఎస్ఐ)-8: సంబంధిత ట్రేడ్‌లో డైరెక్టరేట్ జనరల్ సివిల్ ఏవియేషన్ గుర్తింపుపొందిన మూడేళ్ల డిప్లొమా లేదా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ జారీచేసిన గ్రూప్ 'ఎక్స్' డిప్లొమా ఉండాలి. ఏవియేషన్‌లో రెండేళ్ల పని అనుభవం ఉండాలి. గరిష్ఠ వయసు 28 సంవత్సరాలు.
2. అసిస్టెంట్ రేడియో మెకానిక్ (ఏఎస్ఐ)-11: టెలికమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేయాలి. లేదా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ జారిచేసిన గ్రూప్ 'ఎక్స్' డిప్లొమా. మెయింటెనెన్స్/ నావిగేషన్ ఎక్విప్‌మెంట్ ఫిట్టింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి. గరిష్ఠ వయసు 28 సంవత్సరాలు.
3. కానిస్టేబుల్ (స్టోర్‌మేన్)-3: సైన్స్ సబ్జెక్టుతో మెట్రిక్యులేషన్/ తత్సమాన పరీక్ష పాసవ్వాలి. ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ సంస్థల్లో స్టోర్ లేదా వేర్‌హౌసింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. వయసు 20-25 సంవత్సరాల మధ్య ఉండాలి.

**పరీక్ష:** ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తారు. సమాధానాలు ఓఎంఆర్ పత్రంపై గుర్తించాలి. ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ విధానంలో హిందీ, ఇంగ్లిష్‌ల్లో ఉంటుంది. నాలుగు విభాగాల్లో ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు ఒకటి చొప్పున వీటికి వంద మార్కులు. పరీక్ష వ్యవధి రెండు గంటలు.

- పార్ట్-ఎలో జనరల్ అవేర్‌నెస్ 25, పార్ట్-బిలో జనరల్ ఇంగ్లిష్ 25, పార్ట్-సిలో న్యూమరికల్ ఆప్టిట్యూడ్ 25, పార్ట్-డిలో టెక్నికల్ సబ్జెక్ట్ 25 ప్రశ్నలు ఉంటాయి.
- పరీక్షలో జనరల్/ఓబీసీలు 50 శాతం, ఎస్సీ/ఎస్టీలు 45 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి. ఇలా అర్హులైనవారికి ధ్రువపత్రాల పరిశీలన, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ ఉంటాయి.

**ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్:** (అసిస్టెంట్ ఎయిర్ క్రాఫ్ట్ మెకానిక్ - ఏఎస్ఐ, అసిస్టెంట్ రేడియో మెకానిక్ - ఏఎస్ఐ పోస్టులకు): పురుష అభ్యర్థుల ఎత్తు 165 సెం.మీ., ఛాతీ 76-80 సెం.మీ., ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి. మహిళా అభ్యర్థుల ఎత్తు 150 సెం.మీ., ఎత్తుకు తగిన బరువు ఉండాలి.

**కానిస్టేబుల్ (స్టోర్‌మేన్):** పురుషుల ఎత్తు 165 సెం.మీ., ఛాతీ 80-85 సెం.మీ. ఉండాలి. మహిళల ఎత్తు 150 సెం.మీ. అందుకు తగ్గ బరువు ఉండాలి.

ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (అసిస్టెంట్ ఎయిర్ క్రాఫ్ట్ మెకానిక్ - ఏఎస్ఐ, అసిస్టెంట్ రేడియో మెకానిక్ - ఏఎస్ఐ పోస్టులకు): పురుషులు మైలు దూరం పరుగును 8 నిమిషాల్లో ముగించాలి. 4 అడుగుల 6 అంగుళాల స్టాండింగ్ బోర్డ్ జంప్ చేయాలి. 6 అడుగుల క్లియర్ ద డిచ్, 7 అడుగుల (ఎక్స్‌క్లూడింగ్ 1 ఫీట్ రీచ్) జంప్ అండ్ రీచ్ ఉంటుంది. మహిళలు మైలు దూరం పరుగును 12 నిమిషాల్లో ముగించాలి. 3 అడుగుల స్టాండింగ్ బోర్డ్ జంప్, 4 అడుగుల క్లియర్ ద డిచ్ ఉంటుంది. 6 అడుగుల (ఎక్స్‌క్లూడింగ్ 1 ఫీట్ రీచ్) జంప్ అండ్ రీచ్ ఉంటుంది.

**కానిస్టేబుల్ (స్టోర్‌మేన్) పోస్టుకు:** పురుషులు 5 కిలోమీటర్ల దూరం 24 నిమిషాల్లో పరుగెత్తాలి. మహిళలు 1.6 కిలోమీటర్ల దూరాన్ని 8 నిమిషాల 30 సెకన్లలో చేరుకోవాలి.

వీటన్నింటిలోనూ అర్హత సాధించినవారికి ట్రేడ్ టెస్ట్ నిర్వహిస్తారు. అనంతరం వైద్య పరీక్షలు జరిపి.. విజయవంతమైనవారికి కేటగిరీలవారీగా నియామకాలు చేపడతారు.

**అన్ని పోస్టులకూ దరఖాస్తుకు చివరి తేదీ:** 15.04.2024

**వెబ్‌సైట్:** rectt.bsf.gov.in